# <u>పత్రికా ప్రకటన</u>

**తేది. 24.12.2017.**

## పగలు మరియు రాత్రి సమయాలలో తాళాలు వేసి ఉన్న ఇళ్ళలో దొంగతనాలు చేసే ఉత్తర ప్రదేశ్‌కు చెందిన అంతరాష్ట్ర నేరస్తులు అరెస్టు

***వారి వద్ద నుండి సుమారు రూ.12 లక్షలు విలువ చేసే బంగారం మరియు వెండి స్వాధీనం***

ఈ మధ్య కాలంలో నగరంలో జరుగుతున్న దొంగతనాల పై ప్రత్యేక దృష్టిసారించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐ.పి.ఎస్ గారి ఆదేశాల మేరకు సిసిఎస్ పోలీసులు దొంగతనాల నియంత్రణ నిమిత్తం పోలీసు గస్తీని ముమ్మరం చేయడంతో పాటు అంతర్ జిల్లా, అంతర్ రాష్ట్ర నేరస్తులు, పాత నేరస్తులు, జైలు నుండి విడుదలైన నేరస్తులు, అనుమానస్పద వ్యక్తుల కదలికలు, ఇళ్ళ దొంగతనాలకు పాల్పడే వ్యక్తులపై నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో ది.23.12.2017న విజయవాడ సిసిఎస్ పోలీసులకు అందిన సమాచారము మేరకు ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన **ఖాలిద్ (45) సాబిర్ (26), సోను నయిం (24)** అను వారలను విజయవాడ గవర్నర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధి రైల్వేస్టేషన్ సమీపంలోని నాపరాళ్ళడిపో వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న వారిని అదుపులోనికి తీసుకొని విచారించడం జరిగింది.

విచారణలో పై ముగ్గురు ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం హాపూర్ ప్రాంతానికి చెందిన వారిగా, చిన్న నాటి నుండి చెడు వ్యసనాలకు అలవాటు పడి, తేలికగా డబ్బులు సంపాదించాలని, ఈ క్రమంలో దొంగతనాలు చేసి తద్వారా వచ్చే డబ్బుతో చెడు వ్యసనాలు తీర్చుకొనవచ్చునని పగలు మరియు రాత్రి సమయాలలో రోడ్లపై తిరుగుతూ, తాళాలు వేసి ఉన్న ఇళ్ళను నిశితంగా గమనించి ఇళ్ళ తాళాలు పగలగొట్టి లోపలికి ప్రవేశించి దొంగతనాలకు పాల్పడుతూ ఉంటారు. వీరు ఉత్తర ప్రదేశ్ రాష్రానికి చెందిన హాపూర్, ఘజియాబద్ మరియు మీరట్‌కు చెందిన సుమారు పదిహేను మంది గ్రూప్‌గా ఏర్పడి నేరాలు చేస్తున్నారు. అందులో నలుగురు లేదా ఐదుగురు ఒక చిన్న గ్రూప్‌గా ఏర్పడి, నేరాలు చెయ్యటానికి సుమారు ఒక సంవత్సర కాలం నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వస్తున్నారు. వీరు గతంలో ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని హాపూర్ మరియు ఘజియాబాద్‌లలో దొంగతనం చేసిన కేసుల్లో పలుసార్లు జైలుకి వెళ్ళినారు, సాబిర్ మరియు సోను నయింలు అన్నదమ్ములు. జైలు నుండి బయటకు వచ్చిన తరువాత తన పాత ప్రవృత్తిని మానక, ఆంధ్రప్రదేశ్‌లోని ఇళ్ళల్లో బంగారం మరియు వెండి ఎక్కువగా ఉంటుందని మరియు విజయవాడ ప్రదాన రైల్వే జంక్షన్ కావటంతో నేరాలకు రావటానికి, నేరం చేసి పారిపోవటానికి అనువుగా ఉంటుందని నేరాలకు విజయవాడను ఎంచుకున్నారు.

నేరానికి వెళ్ళిన సమయంలో వీరిపై ఎవరికైన అనుమానం వచ్చి మీరు ఎవరు అని ఎవరైనా అడిగితే మేము దగ్గరలో ప్లంబర్ పని చేస్తున్నామని చెప్పి ముందుగా వారితో తెచ్చుకున్న పనిముట్లను చూపించి, పని వాళ్ళగా నమ్మించి అక్కడ నుండి జారుకుంటారు. ఈ విధంగా ఖాలిద్ (45), సాబిర్ (26), సోను నయిం (24) మరియు ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం హపూర్ ప్రాంతానికి చెందిన వాసిం అక్రం (24)తో కలసి విజయవాడ నందు ఈ సంవత్సరములో పెనమలూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో-3, అజిత్‌సింగ్ నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో-3, సత్యన్నారాయణపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో-2, కృష్ణలంక పోలీస్‌స్టేషన్ పరిధిలో-1, మాచవరం పోలీస్‌స్టేషన్ పరిధిలో-1, సూర్యారావు పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో-1, కొత్తపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో-1, ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్ పరిధిలో-1, మరియు నెల్లూరు నాల్గవ పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో-1 వీరు నలుగురు కలసి మొత్తం-14 నేరాలు చేసినారు.

(మిగతాది రెండవ పేజీలో....)

ఈ గ్రూపులోని వారు మహారాష్ట్ర, డిల్లీ, మరియు ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలలో నేరాలకు పాల్పడినారు. వీరి గ్రూప్‌లోని మిగతా సభ్యులు కొంతమంది జైలు నందు మరికొంతమంది పరారీలో ఉన్నందున వారిని పట్టుకోవటానికి సిసిఎస్ సిబ్బంది ప్రయత్నిస్తున్నారు.

ఈ నేపథ్యంలో ది.23.12.2017న విజయవాడ సిసిఎస్ పోలీసులకు అందిన సమాచారము మేరకు నిందితులను విజయవాడ గవర్నర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధి రైల్వేస్టేషన్ సమీపంలోని నాపరాళ్ళడిపో వద్ద అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ.12 లక్షలు విలువగల బంగారం మరియు వెండి స్వాధీన పరచుకొనడమైనది.

**1) మొత్తం బంగారం 400 గ్రాములు.**
**2) మొత్తం వెండి 100 గ్రాములు.**
**వాటి విలువ సుమారు రూ.12 లక్షలు.**

-- ×× --